హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . . 1
2. నోవహు ఓడలోనికి వెళ్ళుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).
* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).
* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).
* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2: నోవహు ఓడలోనికి వెళ్ళుట

**ఆదికాండము 7:1-24**

**ఉద్దేశము/లక్ష్యము**: దేవుని యందు విశ్వాసముంచుట వలన నోవహు, అతని కుటుంబము ఓడలో సురక్షితంగా ఉన్న విధముగానే, మనము కూడా ప్రభువైన యేసునందు విశ్వాసముంచిన యెడల దేవుని ఉగ్రతను తప్పించుకుంటాము అని చూపుట.

**ముఖ్యాంశము**: మీకెంతో ఇష్టమైన బొమ్మతో మీ ఇంటి తోటలో ఆడుకొని, ఆ బొమ్మను అక్కడే మరిచిపోయి ఇంటి లోపలికి వెళ్ళిపోయారు అనుకోండి. మరుసటిరోజు ఉదయం లేచినప్పుడు ఆ బొమ్మ కనిపించదు. తోటలోనికి వెళ్లి చూద్దాము అనుకుంటే పెద్ద వర్షం పడుతూ ఉంటుంది. వర్షం తగ్గిన తరువాత వెళ్లి చూస్తే మీ పెంపుడు కుక్క ఆ బొమ్మను చిన్నచిన్న ముక్కలుగా కొరికి తోటలో అంతా పడవేసినట్లు అర్థమైంది. బాధతో పాటు మీ కుక్క మీద కోపం కూడా వస్తుంది కదా! మీకు చాలా ఇష్టమైన బొమ్మ పూర్తిగా పాడైపోయింది. ఆ బొమ్మను బయట పారవేయడం తప్ప మీరు ఇంకేమీ చేయలేరు.

దేవుడు ఈ అందమైన ప్రపంచాన్ని సృష్టించాడు, కాని చెడుతనముతో నిండిపోయిన మానవులు సృష్టిని పాడు చేశారు. దానివలన దేవునికి ఎంతో కోపము, బాధ కలిగింది. దేవుడు పరిపూర్ణుడు మరియు పరిశుద్ధుడు గనుక పాపమును చూడలేడు (హెబ్రీ 1:13). అందువలన సమస్తమును నాశనం చేయాలి అనుకున్నాడు. మనుష్యుల చెడుతనము, దుష్టత్వమును బట్టి దేవుడు ఆ రీతిగా అనుకోవడం న్యాయమే! మానవులు దేవుని మాటలు వినుటకంటె, సాతాను మాటలు వినుటకే ఇష్టపడ్డారు.

**గతవారము**: సమస్తమును నాశనము చేయుటకు ముందు దేవుడు భూమిని పరిశీలించి చూడగా నోవహు దేవుని యందు విశ్వాసము కలిగినవాడిగా కనిపించాడు. నోవహు దేవుని ఎదుట నీతిమంతుడుగా, నిందారహితునిగా ఉండాలని ఎల్లప్పుడూ కోరుకునేవాడు. తన తరం వారు అందరూ చెడ్డవారుగా ఉన్నప్పటికి, నోవహు ఎప్పుడూ వారితో కలిసేవాడు కాదు. నోవహు హృదయపూర్వకంగా దేవుని ప్రేమించేవాడు. దేవుడు నోవహును చూచి, తానుకలుగజేయబోతున్న నాశనమునుండి ఎలాగైనా నోవహును, అతని కుటుంబమును తప్పించాలి అనుకున్నాడు.

జలప్రళయము రాబోతున్నది అని దేవుడు నోవహును హెచ్చరించాడు అని గత వారం తెలుసుకున్నాము (హెబ్రీ 11:07). దేవుడు ఓడను తయారు చేసికొనుమని నోవహుకు ఆజ్ఞాపించాడు అని కూడా చూశాము. నోవహు ఓడను తయారు చేస్తున్న సమయంలోనే జలప్రళయం గురించి ప్రజలను హెచ్చరించాడు(2 పేతురు 2:5). కాని వారు ఆ హెచ్చరికలను ఏమాత్రం లక్ష్యపెట్టక తమ పాపములోనే జీవించుటకు నిర్ణయించుకున్నారు.

**నోవహు ఓడలోనికి ప్రవేశించుట**: అనేక సంవత్సరముల తరువాత ఓడను తయారు చేయుట పూర్తయింది. అప్పుడు దేవుడు నోవహును, అతని కుటుంబమును ఓడలోనికి వెళ్ళమని చెప్పాడు. నోవహు,అతని భార్య, వారి ముగ్గురు కుమారులైన షేము,హాము, యాపెతు, వారి భార్యలు మొత్తం ఎనిమిది మంది ఓడలోనికి వెళ్ళుటకు సిద్ధంగా ఉన్నారు. మరియు దేవుడు నోవహుతో ప్రతి జాతి పక్షులను,జంతువులను, నేలను ప్రాకు వాటిని కూడా ఓడలోనికి తీసుకుని వెళ్ళునట్లు ఆజ్ఞాపించాడు. పవిత్ర జంతువులలో మగవి యేడు, ఆడవి యేడు, పవిత్రములు కాని జంతువులలో ప్రతి జాతివి మగది ఒకటి ఆడది ఒకటి ఓడలో ఉంచుకోవాలి అని దేవుడు నోవహుకు ఆజ్ఞాపించాడు. జలప్రళయము తరువాత భూమి మీద అన్ని జీవరాశులు బ్రతికి ఉండునట్లు, నోవహు దేవుడు ఆజ్ఞాపించిన విధముగా చేయుటకు సిద్ధపడ్డాడు.

కాని నోవహు వాటన్నింటిని ఎలా పట్టుకోగలడు? ఎగిరే పక్షులను నోవహు పట్టుకోగలడా? దేవుడు తన సృష్టిపై సంపూర్ణ అధికారము కలిగియున్నాడు. దేవుని ఆజ్ఞ ప్రకారము పవిత్ర జంతువులలోను, పక్షులలోను, నేలనుప్రాకు వాటన్నిటిలోను మగది, ఆడది జంటలుగా ఓడలో ఉన్న నోవహు దగ్గరకు చేరాయి. దేవుడు అవన్నియు సరియైన సమయానికి ఓడలో ప్రవేశించునట్లు చేశాడు. అవి రావటం చూచినప్పుడు నోవహు ఎంతో ఆశ్చర్యపడి ఉండవచ్చు. వాటినిచూచి దేవునికి ఉన్నఅధికారాన్ని నోవహు బాగుగా అర్థం చేసుకుని ఉండవచ్చు. జంతువులు, పక్షులు

అన్నిఓడలోకి ప్రవేశించాయి. అందులో ఒక్కటి కూడా తప్పించుకొనుటకు ప్రయత్నించలేదు. అన్నీవరుసగా, క్రమముగా ఓడలోనికి చేరుకుని ఉండవచ్చు. నోవహు, అతని కుటుంబము,జంతువులు, పక్షులు అన్నీక్షేమంగా ఓడలోనికి ప్రవేశించిన తరువాత దేవుడు ఓడను మూసివేశాడు. ఆయన ఎన్నడూ వారిని విడిచి పెట్టలేదు. ప్రతి క్షణం వారిని గూర్చి శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఇప్పుడు ఆ ఓడలోనికి ఎవరూ ప్రవేశించలేరు, లోపల ఉన్నవారు బయటకు రాలేరు.

నోవహును ఎగతాళి చేసిన జనులు, జంతువులు, పక్షులు ఓడ దగ్గరకు వెళ్ళటం చూసి ఉండవచ్చు. అయినా వారిలో ఎటువంటి మార్పు కలగలేదు. దేవుడు జలప్రళయం పంపుతాడు అనే భయం వారిలో లేదు. వారు ఎంత కఠినమైన, మూర్ఖమైన హృదయాలు కలిగియున్నారో గమనించారా! నోవహు కుటుంబం కాకుండా కనీసం ఒక్కరు కూడా ఆ ఓడలోనికి వెళ్ళటానికి ఇష్టపడలేదు. దేవుని హెచ్చరికలను నిర్లక్ష్యం చేసిన ఆ ప్రజలను చూచి నోవహు ఎంతో బాధపడి ఉండవచ్చు.

**దేవుడు జలప్రళయము పంపుట**: నోవహు ఓడలో ప్రవేశించిన తరువాత ఏడు దినములకు వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం చూచిన తరువాత బయట ఉన్న జనులు ఎలా ఆలోచించి ఉంటారు? నోవహు మాటలు వింటే బాగుండేది అని అనుకుని ఉండవచ్చు. ఓడలోనికి వెళ్ళటానికి ఎంతగానో ప్రయత్నించి ఉంటారు, కాని సమయం దాటిపోయింది. నోవహు ఓడ తయారు చేస్తున్నప్పుడు మనస్సులు మార్చుకోవడానికి ఎంతో సమయం వారికి ఉంది, కాని వారు లక్ష్యపెట్టలేదు.

అంతకుముందు ఎన్నడూ లేనివిధంగా ప్రచండ వర్షం భూమి మీద కురిసింది. ఆకాశపు జలముల ఊటలన్నీ ఒక దినమందే తెరువబడి నట్లుగా వర్షం కురవడం మొదలుపెట్టింది. నలుబది పగళ్లు నలుబది రాత్రులు ప్రచండ వర్షము భూమిమీద కురిసింది(7:12). ఆ జలములు భూమిమీద అత్యధికముగా ప్రవహించినందున గొప్ప పర్వతములు కూడా మునిగిపోయాయి. అప్పుడు పక్షులు, పశువులు, మృగములు, భూమిమీద ప్రాకు పురుగులు, భూమిమీద సంచరించు సమస్త శరీరులు, సమస్త నరులు చనిపోయారు (7:21-23).


ఓడలో ఉన్న నోవహు, మిగిలినవారు ఎలా ఉన్నారు? వారు క్షేమంగా ఉన్నారు. ఓడ కప్పుమీద వర్షం పడుతున్న శబ్దం విని వారు భయపడి ఉండవచ్చు. అంత పెద్ద ఓడ నీటిపై తేలుతూ వెళ్తుంటే భయంతో కేకలు వేసి ఉంటారు. భూమిపై ఉన్న జీవరాసులు అన్నీ నశించినప్పటికి, తమను క్షేమంగా ఉంచిన దేవునికి నోవహు, అతని కుటుంబము ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించి ఉండవచ్చు.

**సందేశము**: దేవుడు ఎంతో దీర్ఘశాంతము కలిగినవాడైనప్పటికి, భూమి మీద మనుష్యుల పాపము సహించలేకపోయాడు. మానవులు దేవుని హెచ్చరికను ఏమాత్రం పట్టించుకొనలేదు. దేవుని మాటలు విశ్వసించి, విధేయత చూపిన నోవహు కుటుంబం ఓడలో ప్రవేశించి క్షేమంగా ఉండగలిగారు. మిగిలినవారు అవిశ్వాసముతో నశించి పోయారు.

**అన్వయింపు**: నోవహు దినములలో వలె ఈ దినములలో కూడా మనుష్యులు చెడ్డవారుగా ఉన్నారు. తనపై విశ్వాసం ఉంచని మనుష్యుల యెడల దేవుని ఉగ్రత రాబోవుచున్నది అని బైబిల్ లో వ్రాయబడింది. నోవహు దినములనాటి జలప్రళయము కంటె మనుష్యకుమారుని రెండవ రాకడ దినము ఎంతో భయంకరంగా ఉండబోతుంది. మన అందరి హృదయాలు కూడా మోసకరమైనవి. ప్రభువైన యేసును రక్షకునిగా అంగీకరించకుండా, ఆయనయందు విశ్వాసము ఉంచక పోయినయెడల మనకు కూడా శిక్ష ఉంటుంది. ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే దేవుని శిక్ష నుండి మనలను తప్పించగలడు. ఎందుకంటే, మన పాపములను క్షమించుట కొరకు యేసు సిలువలో తన ప్రాణాన్ని అర్పించాడు. ఆయన వైపు తిరిగి మన పాపములు క్షమించమని అడిగిన యెడల మనము రక్షణ పొందుతాము. దేవునికి మన జీవితాలలో మొదటి స్థానం ఇచ్చి, ఎల్లప్పుడూ మనతో ఉండమని ప్రార్ధన చేయాలి. నాకు ఇప్పుడు దేవునితో అవసరం లేదు అని అనుకుంటే మరొక సమయం రాక పోవచ్చు. నోవహు దినములలో జనులు కూడా అలాగే దేవుని మాటలు లక్ష్యపెట్టకుండా నశించిపోయారు. మనము అలాంటి నిర్లక్ష్యమైన జీవితం జీవించకుండా దేవుని మన హృదయాలలో చేర్చుకోవాలి.

**కంఠతవాక్యము**: అందుకు వారు – "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును, నీ ఇంటి వారును రక్షణ పొందుదురు" అని చెప్పారు. (అ.కా. 16:31).

# నోవహు ఓడలోనికి వెళ్ళుట




నోవహు, అతని కుటుంబం మరియు జంతువులన్నీ ఓడలోకి వెళ్ళాయి. దేవుడు వారి వెనుక తలుపు మూసేశాడు.

# నోవహు ఓడలోనికి వెళ్ళుట


ఇక్కడ అతికించండి

కింద ఉన్న ఓడ బొమ్మను కత్తిరించి, ఇక్కడ అతికించండి



నోవహు, అతని కుటుంబం మరియు జంతువులన్నీ ఓడలోకి వెళ్ళాయి. దేవుడు వారి వెనుక తలుపు మూసేశాడు.

ఈ ఓడను కత్తిరించండి



# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ర | ఏ | ఢ | త | య | భి | య | ఘ | ప | ఋ |
| శ | భి | భ | దు | ష్ట | త్వ | ము | శ | త | ఛ |
| ప్రా | నా | శ | నం | ఢ | ప | ర | భ | శ | భ |
| ర్థ | ఛ | భ | ఆ | ఋ | కు | టుం | బం | శ | ర |
| న | ప్ర | ఛ | శ | ర | య | ఢ | ఏ | ప | భ |
| భి | భు | ర | ప | ర | శ | ర | ఆ | భ | ఏ |
| ఏ | వు | ఉ | గ్ర | త | ప | ఘ | క్రీ | స్తు | త |
| ఛ | ప | భి | ఆ | మో | సం | ఏ | ఏ | ఘ | శ |
| ఋ | ర | త | ర | భ | ఋ | ఢ | ర | ఏ | ఋ |
| శ | ఢ | ఛ | య | భ | ర | ఆ | ర | య | ప |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. కుటుంబం
2. ఉగ్రత
3. దుష్టత్వము
4. నాశనం
5. ప్రభువు
6. ప్రార్థన
7. క్రీస్తు
8. మోసం